Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS irspublications12@gmail.com

IRS PUBLICATIONS irspublications12@gmail.com

శనివారం, 17 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 69 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




# దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు

మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన

ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం

ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు

హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం

నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్యసేవలు బంద్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటన

## అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు

కోల్‌కతా,ఆగస్ట్16(సూర్యవాస్తవం): కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున మిగతా 2లో..

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

నివాళులర్పించిన ప్రముఖులు

న్యూఢిల్లీ,ఆగస్ట్16(సూర్యవాస్తవం): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి మిగతా 2లో..



# మంకీపాక్స్.. అంటువ్యాధి

మంకీపాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా

## ఆరోగ్య సంస్థ ప్రకటన

ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ పాక్స్ కేసులు నమోదు

హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు



కరోనా కంటే మంకీపాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ పాక్స్‌కసులు నమోదయ్యాయి.ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు.

న్యూఢిల్లీ,ఆగస్ట్16(సూర్యవాస్తవం): ఆఫ్రికాలో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ వాచ్‌డాగ్ ప్రజారోగ్యశాఖ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ వైరస్ వ్యాప్తి పలు ఆఫ్రికన్ దేశాల్లో, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాపిస్తుంది. మంకీపాక్స్‌ను కాంటినెంటల్ సెక్యూరిటీ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటిస్తున్నామని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధిపతి జీన్ కసేయా చెప్పారు. -ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉన్నందున, ఈ అంటు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మిగతా 2లో..

## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవ ఎన్నిక..

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): విశాఖ స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన మిగతా 4లో..

# చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్

పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు

స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటు




అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేదిలేదు

ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలేది లేదు

రెడ్ బుక్ విషయంలో ఊరూరూ వెళ్లి మాట్లాడ

మంత్రి నారా లోకేష్

ఏపీలో మరో 99 అన్న క్యాంటీన్లు ప్రారంభం



తాడేపల్లి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నులకపేట ప్రాంతంలో అన్న క్యాంటీన్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆయన స్వయంగా పలువురికి అల్పాహారం వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడా రు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలేది లేదని ప్రచారంలో చెప్పానన్నారు. రెడ్ బుక్ విషయంలో ఊరూరూ వెళ్లి మాట్లాడనని వివరించారు. దీనిపై ప్రజలకు తాను హామీ ఇచ్చానన్నా రు. దానికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. అందుకే ఎన్నికల్లో ప్రజలు మాకు మంచి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. పనిలోపనిగా గత ప్రభుత్వం చేసిన మిగతా 2లో..

## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..!

హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలి

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు

హిందూపురం,ఆగస్ట్16(సూర్యవాస్తవం): శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పుపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి కాకుండా హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు బాలయ్య.. ఈ రోజు తన నియోజకవర్గంలో మిగతా 2లో..



## నా కొడుకుపై తప్పుడు కేసులు

కేసులు పెట్టి పాలకులు ఆనందపడుతున్నారు

మాజీ మంత్రి జోగి రమేష్ ఆవేదన

మంగళగిరి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): మంగళగిరిలో మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసు విచారణ ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడు అప్పటి సీఎం జగన్ పై అసభ్య పదజాలంతో తిట్టారు.. అందుకే నేను చంద్రబాబు దగ్గరకు వెళ్ళి ఫిర్యాదు చేయాలని వెళ్లాను.. నిరసన తెలుపుతున్న నాపై దాడి చేసారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వస నీయత మిగతా 2లో..



## త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభం

డిజైన్, నిర్మాణ అంశాలపై వర్క్ షాప్ ఏర్పాటు

నీటి మట్టం 8 మీటర్ల దిగువన ఉండేలా పంపింగ్

విదేశీ నిపుణుల బృందం కీలక సూచనలు

ప్రాజెక్టను పర్యవేక్షించిన ఇంజినీర్ల బృందం

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రాజెక్టుల్లో కీలకమైనది పోలవరం ప్రాజెక్టులు.. అయితే, పోలవరం ప్రాజెక్టు సవాళ్లపై అధ్యయనం చేసిన విదేశీ నిపుణుల బృందం కీలక సూచనలు చేసింది. వర్షాకాలం దాటగానే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు వీలుగా డిజైన్, నిర్మాణ అంశాలు చర్చించేందుకు వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఇందులో పోలవరం ప్రాజెక్ట్ డిజైనర్, ప్రాజెక్టను పర్యవేక్షించే ఇంజినీర్ల బృందం, విదేశీ నిపుణుల బృందం ఉండాలని సూచించింది. మిగతా 4లో..



## తుంగభద్ర డ్యామ్ గేటు మరమ్మత్తులు ప్రారంభం

తాత్కాలిక గేటు అమర్చేందుకు తీవ్ర ప్రయత్నాలు

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం మిగతా 2లో..

## వైసీపీ నేత అవినాష్‌కు బిగ్ షాక్..

దుబాయ్ వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం): వైసీపీ నాయకుడు దేవినేని అవినాష్‌కు బిగ్ షాక్ తగిలింది. శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. గురువారం రాత్రి మిగతా 2లో..

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళు లర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళు లు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయవేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.



## తుంగభద్ర డ్యామ్ గేటు మరమ్మత్తులు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

కాబోతోందని అంటున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు. జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజినీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది. తుంగభద్ర డ్యామ్ దిగువన ఉన్న సుంకేసుల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులన్నీ ఇప్పటికే నిండిపోవడంతో వందల టీఎంసీల వరద నీరు సముద్రం పాలవుతోంది. దానికి అడ్డుకట్ట వేసే క్రమంలో ఇంజినీరింగ్ నిపుణులు పెద్ద సాహసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి.. తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటును అమర్చడం చాలెంజింగ్ విషయం. ఎందుకంటే.. భారీ ప్రవాహంలో గేటును అమర్చడం అంత ఈజీ పని కాదు. ఎంతో బరువు ఉన్న ఇనుప గేటును ఫోర్సుగా వెళుతున్న నీటిలో దింపి.. వాటర్ కెమెరాలు.. ఆక్సిజన్ మాస్కులతో కొంతమంది నిపుణులు నీళ్లలోకి దిగి ఆ గేటును దిమ్మమీద అమర్చాల్సి ఉంటుంది. అందుకే.. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేటు అమర్చే పనులపై దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ నిపుణులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేట్లు అమర్చే ప్రక్రియ సక్సెస్ అయితే.. రాబోయే రోజుల్లో భారీ ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఎలా ముందుకెళ్లవచ్చు అనేది క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే.. తుంగభద్ర డ్యామ్ గేట్ తాత్కాలిక గేటు అమర్చే పనులు సక్సెస్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.



# మంకీపాక్స్.. అంటువ్యాధి

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించారు. ఉన్నత విద్య అభ్యసించే ఆఫ్రికన్ విద్యార్థులకు హైదరాబాద్ ప్రముఖ గమ్యస్థానంగా ఉంది. డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆఫ్రికన్ విద్యార్థులపై వైద్యులు దృష్టి సారించారు. ఆఫ్రికాలో 2022వ సంవత్సరంలో మంకీఫాక్స్ వ్యాధిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఈ వైరస్ మశూచి వంటి లక్షణాలతో కూడిన వైరల్ జూనోటిక్ వ్యాధి అని తేలింది.

ఈ వైరస్ మంకీపాక్స్ వైరస్ వల్ల సంభవిస్తుంది. ఈ వ్యాధిని మొదటిసారిగా 1958వసంవత్సరంలో కోతుల్లో కనుగొన్నారు. మొదటి మానవ కేసు 1970వ సంవత్సరంలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వెలుగుచూసింది. 2003వ సంవత్సరంలో ఆఫ్రికా వెలుపల మొట్టమొదటి మంకీపాక్స్ వ్యాప్తి అమెరికాలో వెలుగుచూసింది. మంకీఫాక్స్ వైరస్ గాలి ద్వారా సంక్రమించే కోవిడ్‌లా కాదు. ఈ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం, లైంగిక సంపర్కం లేదా గాయాలతో సన్నిహిత సంబంధం ద్వారా మాత్రమే వ్యాధి సోకుతుంది. మంకీఫాక్స్ లక్షణాలు:మంకీఫాక్స్ వైరస్ లక్షణాలు శోషరస గ్రంథుల వాపు, జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్ర బలహీనతలుంటాయి. జ్వరం వచ్చిన 1-3 రోజులకు చర్మంపై దద్దుర్లు మొదలవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గురువారం మంకీపాక్స్‌ను అంతర్జాతీయ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో, ప్రజలు ఈ వైరస్ ప్రమాద కారకాలు,ఎక్స్‌పోజర్‌ను తగ్గించే చర్యల గురించి తెలుసుకోవాల్సి ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఆఫ్రికా దేశం నుంచి హైదరాబాద్ కు విద్యార్థులు వచ్చినందున,మంకీఫాక్స్ వైరల్ ఇన్‌ఫెక్షన్ గురించి సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ నగరానికి చెందిన ఆశ్రిత ఆసుపత్రి డాక్టర్ రామ్మోహన్ రావు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఆఫ్రికా విద్యార్థుల వల్ల మంకీఫాక్స్ వైరస్ ప్రబలినట్లు ఎలాంటి కేసులు రాలేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. ఈ వైరస్ గురించి హైదరాబాద్ లో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని డాక్టర్ రాజారావు కోరారు. ఆఫ్రికన్ దేశాలకు చెందిన మంకీఫాక్స్ రోగుల ప్రయాణ చరిత్రను తప్పనిసరిగా ట్రాక్ చేయాలి. మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం ద్వారా వ్యాపిస్తుంది. గత 21 రోజుల్లో ఆఫ్రికా నుంచి హైదరాబాద్ వచ్చిన వారి ప్రయాణ చరిత్రను పరిశీలించాల్సి ఉంది. శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉంటే,వారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

### విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో



శ్రీహరికోట,ఆగస్ట్16(సూర్యవాస్తవం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు. ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది.

అంతేకాదు, ఇది %గూూం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..!

మొదటిపేజీ తరువాయి..

పర్యటించిన ఆయన.. అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.. స్వయంగా టిఫిన్ వడ్డించారు.. ఆ తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడిపారు.. అయితే, ఈ పర్యటనలోనే ఆయన హిందూపురంను జిల్లా కేంద్రంగా మార్చాలనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు.. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.. అంతేకాదు.. సత్యసాయి జిల్లా పేరులో ఎలాంటి మార్పు చేయకుండా.. జిల్లా హెడ్ క్వార్టర్ ను హిందూపురం చేయాలంటూ గతంలోనే బాలకృష్ణ ఆందోళన చేపట్టిన విషయం విదితమే.. తాజాగా బాలకృష్ణ వ్యాఖ్యలతో మరోసారి సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు తప్పదా? అనే చర్చ నడుస్తోంది. కాగా, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్లో ఒక జిల్లా%ౌ% జిల్లాల పునర్వ్యవస్థీకరణ భాగంగా 2022లో పాత అనంతపురం జిల్లాలో నుండి ఈ జిల్లా ఏర్పడింది. జిల్లా కేంద్రం పుట్టపర్తిగా నిర్ణయించారు.. అయితే, శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద పట్టణంగా హిందూపురం ఉంది.. దాంతో.. అప్పటి నుంచి అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ.. హిందూపురంను శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా చేయాలని డిమాండ్ వినిపిస్తూ వస్తున్నారు. మరి, ఇప్పుడు ప్రభుత్వం కూడా మారడంతో అటువైపు అడుగులు పడతాయేమో చూడాలి.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేదిలేదు

మొదటిపేజీ తరువాయి..

ఙ

కొన్ని అంశాలపై యాక్షన్ తప్పదన్నారు. ముఖ్యంగా లిక్కర్, ఇసుక దందాలు కొనసాగాయని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు వ్యవహారం గురించి కీలక విషయాలు వెల్లడించారు మంత్రి. అగ్రిగోల్డ్ భూమి పత్రాలు తీసుకుని, ఫేక్ పత్రాలు క్రియేట్ చేసి.. ఆయా భూములను సొంతం చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వాటిని అమ్మేశాడన్నారు. ఇలాంటి వాటిపై యాక్షన్ తీసుకోకూడదా? అంటూ ప్రశ్నించారు. ఇంకా లిక్కర్, ఇసుక దందాలపై చర్యలు తప్పవంటూ సంకేతాలు ఇచ్చేశారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెబితే నిజం అవుతుందని జగన్ భావిస్తున్నారని అన్నారు మంత్రి నారా లోకేష్. అందుకే ఫేక్ జగన్ అని పేరు పెట్టామన్నారు. చివరకు అన్న క్యాంటీన్ల నిర్వహణకు వచ్చే




విరాళాలపైనా ఆ పార్టీ ఏడుస్తోందని దుయ్యబట్టారు. సైకోల బారి నుంచి పేదలని రక్షించడానికే విరాళాలు సేకరిస్తున్నట్లు తెలియజేశారు. మొత్తానికి జగన్ చేసిన కామెంట్స్‌కు ఫుల్ స్టాప్ పెట్టారు మంత్రి నారా లోకేష్. కాగా మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్.. అందులో ఏముంది? జగన్ ఎందుకు భయపడు తున్నారు? పదేపదే జగన్ ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావిస్తున్నారు? ఏదో విధంగా అధికార ప్రభుత్వంపై బురద జల్లడానికేనా? టీడీపీ ఎందుకు సైలెంట్‌గా ఉంటోంది? ఆయా ప్రశ్నలకు సమాధానం బయటకు వచ్చేసింది. వైసీపీ అధినేత జగన్ మీడియా ముందుకొచ్చిన ప్రతీసారీ రెడ్ బుక్ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నా రు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని పదేపదే దుయ్యబడుతున్నారు. ఈ వ్యవహారంపై టీడీపీ నుంచి పెద్దగా కౌంటర్లు లేకపోవడంతో నేరుగా మంత్రి నారా లోకేష్ రంగంలోకి దిగేశారు. ఈ విషయంలో వైసీపీ లేవనెత్తిన ప్రశ్నలకు తనదైనశైలిలో రిప్లై ఇచ్చేశారాయన. శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నులకపేట ప్రాంతంలో అన్న క్యాంటీన్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆయన స్వయంగా పలువురికి అల్పాహారం వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడా రు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలేది లేదని ప్రచారంలో చెప్పానన్నారు. ఏపీలో అన్న క్యాంటీన్లు తిరిగి పున:ప్రారంభమవుతున్నాయి. గురువారం సీఎం చంద్రబాబు గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించగా.. శుక్రవారం రాష్ట్రంలో మరో 99 అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఇప్పటికే పలు జిల్లాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మండలానికో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ అన్న క్యాంటీన్లను ట్రస్ట్ ద్వారా శాశ్వతంగా నసాగించనున్నట్లు ప్రకటించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని మొదట భావించినప్పటికీ భవన నిర్మాణ పనులు పూర్తికానందున విడతలవారీగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక, గుంటూరు జిల్లా తాడేపల్లి మండంలోని నులకపేటలో శుక్రవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అనంతరం అల్పాహారం వడ్డించారు. ఒంగోలులో అన్న క్యాంటీన్ ను మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. కుప్పంలో అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించారు. పేదలకు అవసరమైన ప్రదేశాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 99 క్యాంటీన్లు ప్రారంభిచామన్నారు. ఒక్కో వ్యక్తికి రోజూ రూ.90 ఖర్చు చేస్తున్నామని, ఇందులో ప్రభుత్వం రూ.75 భరిస్తుందన్నారు. దాతల నిధులతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని మంత్రి వెల్లడించారు. అన్న క్యాంటీన్లలో రూ.5కే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనం అందించనున్నారు. ఇక, ఈ క్యాంటీన్ల నిర్వహణకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. అల్పాహారానికి రూ.22, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి కలిపి రూ.68 ఖర్చు అవుతుండగా.. ఒక్కరోజు ఒక్కరికి మొత్తం రూ.90 వరకు ఖర్చు అవుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ఒక్కరోజు ఒక్కరు మూడు పూటలకు కలిపి రూ.15 చెల్లిస్తే.. మిగతా డబ్బును రూ.75ను ప్రభుత్వం, దాతలు ఖర్చు చెల్లించనున్నారు. ఈ క్యాంటీన్లలో మూడు పూటలు కలిపి ఒక్కరోజు 1.05 లక్షల మంది పేదలకు ఆహారం సరఫరా చేయనున్నారు. ఉదయం 35వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేలు. రాత్రి మరో 35 వేల మందికి భోజనం అందించనున్నారు. అన్న క్యాంటీన్లలో పేదలు, పనికోసం బయటకి వచ్చిన వారు రూ.15 చెల్లించి మూడు పూటలు కడుపునిండా తినవచ్చని తెలిపింది. తొలి విడతలో ప్రభుత్వం 100 క్యాంటీన్లను ప్రారంభించింది. అన్న క్యాంటీన్ల పున: ప్రారంభం సంతోషకర విషయమని, అయితే వీటిని ఆస్పత్రుల వద్ద ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని చూడటానికి వచ్చేవారు, లేదా కుటుంబ సభ్యులు రోజులో ఒక్కపూట భోజనం చేసేందుకు కనీసం రూ.50 నుంచి రూ.80 వరకు ఖర్చు అవుతుందన్నారు. ఈ అన్న క్యాంటీన్లను ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేస్తే.. రూ.15కే మూడు పూటలు తినేందుకు అవకాశం ఉంటుందన్నారు.



## నా కొడుకుపై తప్పుడు కేసులు

మొదటిపేజీ తరువాయి..

అవసరం.. ప్రజలు మంచి విజయాన్ని ఇచ్చారు.. పాలకులు కక్షపూరిత వాతావరణంలో రాజకీయాలు చేస్తే ప్రజలు అన్ని గమనిస్తూనే ఉంటారు అని ఆయన పేర్కొన్నారు. వివాదాస్పద భూములు కొనాలని ఎవరూ అనుకోరు.. అభం శుభం తెలియని నా కొడుకుపై తప్పుడు కేసులు పెట్టి ఆనంద పడుతున్నారు అంటూ మాజీ మంత్రి జోగి రమేశ్ వెల్లడించారు. ఇక, రాజకీయ కోపాలు ఉంటే నా మీద తీర్చుకోండి అని జోగి రమేశ్ పేర్కొన్నారు. పిల్లలు జోలికి వెళ్ళడం సరి కాదు.. మీకు అనుమానాలు ఉంటే, చంద్రబాబు, పవన్



కళ్యాణ్ ల దగ్గరకు వచ్చి అనుమానాలు తీరుస్తా.. అంతేకాని రెడ్ బుక్ రాజ్యాంగం అవసరం లేదు.. 2002 నుంచి నేను ఒకే నంబరు వాడుతున్నా.. పోలీసులు అడిగిన ఏ సమాచారం అయినా ఇస్తా.. పరుష పదజాలం వాడిన మా పరిస్థితి ఏమయ్యిందో.. ఇప్పటి పాలకుల పరిస్థితి అదే అవుతుంది అని మాజీ మంత్రి జోగి రమేశ్ వెల్లడించారు.

## వైసీపీ నేత అవినాష్‌కు బిగ్ షాక్..

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా..శంషాబాద్ విమానాశ్రయం అధికారులు మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. అవినాష్‌పై కేసులు ఉన్నందున ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని పోలీసులు కోరారు. ఇమ్మిగ్రేషన్ సమయంలో అవినాష్‌పై లుకౌట్ నోటీసులు ఉండటంలో అప్రమత్తమైన పోలీసులు అవినాష్ దుబాయ్ ప్రయాణాన్ని అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమిలేక అవినాష్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెనక్కి వెళ్లిపోయారు. కాగా, టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడితోపాటు టీడీపీ నాయకుడు పట్టాభి ఇంటిపై జరిగిన దాడి ఘటనల్లో దేవినేని అవినాష్‌పై కేసులు నమోదయ్యాయి. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అవినాష్ నిందితుడిగా ఉన్నారు. అంతకుముందు మూడేళ్ల క్రితం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. ఈ దాడి వెనుక అవినాష్ హస్తం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇందులో భాగంగానే ఆయనపై పలు కేసు నమోదయ్యాయి. దేవినేని అవినాష్ దుబాయ్ పారిపోయేందుకు ప్రయత్నం చేశారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా, అంతకుముందు 2019 ఎన్నికల్లో గుడివాడ నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. తర్వాత వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున దేవినేని అవినాష్ విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. వైసీపీ హయాంలో టీడీపీ నేతలపై దూకుడుగా వ్యవహరించిన ఆయన టీడీపీ కార్యాలయాలపై దాడిలో ప్రధాన పాత్ర పోషించారనే అనుమానాలు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, శంషాబాద్ విమానాశ్రయంలో దేవినేని అవినాష్ విదేశీ పర్యటనను అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైందని, ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని మంగళగిరి పోలీసులు శంషాబాద్ పోలీసులకు సూచించారు. అనుమతి నిరాకరించడంతో అవినాష్ వెనుదిరిగారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## దేశ సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ !

దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రధానికి అవగాహన లేనట్లుగా ఉంది. లేదా..కావాలనే వాటిని పట్టించుకోవడం లేదా.. అన్నది అర్థం కావడం లేదు. ప్రధాని మోడీ ఎర్రకోట వేదికగా చేసిన ప్రకటనలపై విమర్శలు ఎలా ఉన్నా.....దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రసంగంలో ప్రకటించలేదు. ఇంట్లో ఈగల మోత ..బయట పల్లకి మోత అన్న చందంగా మోడీ తీరు ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించరు. ప్రస్తావించరు. చెబితే వినరు అన్న చందంగా మోడీ పదేళ్ళ పాలన సాగింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై ప్రస్తావనా లేదు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నాయి. లక్ష్యం ఉండాల్సిందే. కానీ గత పదేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరిగింది..కొనుగోలు శక్తి పెరిగిందా లేదా అన్న చర్చ చేయడం లేదు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉత్తరాదిలో అతలాకుతలం చేసిన వరదలు, కొండచరియలు విరిగి పోవడం, మణిపూర్‌లో ఊచకోతలు, ధరల పెరుగుదల,నిరుద్యోగం, ఆర్థికమాంద్యం కోసం తీసుకునే చర్యల గురించి ప్రస్తావించ లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ఏటా మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలు కావడంలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించ బోతున్నారో కూడా చెప్పడంలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్రచికిత్స చేసే విషయాన్ని మరచి పోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగ లేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా చేయడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ధి కానరావడం లేదు.అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగం పై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి తొలినాళ్ల హామీలను ఇప్పుడు ఎక్కడా ప్రస్తావించడం లేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పడంలేదు. ఇలా సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రజలను పట్టించుకోకుండా మరోమారు ఓటేశారు. ఓ రకంగా సుతిమెత్తగా హెచ్చరించారు. సీట్ల సంఖ్య తగ్గించి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అయినా ఆయన ఆలోచన ధోరణి మారడం లేదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్ఛేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అందుకేనేమో కొత్తగా వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ కావాలన్న ఆకాంక్షను తెలియ చేశారు. ఇలా ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం వల్ల దేశం పురోగమించదని గుర్తించడం లేదు. అవరోధాలను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకలుకు లేకుండా పోయింది. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతున్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని పాలకుల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఇలాగే ఎపి, తెలంగాణలు దారుణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయి. అయినా ఉచిత పథకాలను మానడం లేదు. పన్నులు వేయడం లేదంటూనే పరోక్షంగా పన్నులు వసూళ్లు చేస్తున్నారు. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే స్థిరమైన ప్రగతిని సాధించగలం. దిగుమతులను తగ్గిస్తూ పోతూ, ఎగుమతలుపై దృష్టి పెట్టాలి. అనవసర వస్తువులను అదేపనిగా దిగుమతి చేసుకోవడం తగ్గించాలి. ఇబ్బడిముబ్బడిగా ప్రపంచ మార్కెట్ మనపై పెత్తనం చేయకుండా చూసుకోవాలి. ఇవన్నీ మరచి ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎంతకాలం అయినా భారత్ పురోగతి సాధించదు. నిజానికి చిత్తశుద్ధితో సమస్య పరిష్కారినిక కృషి చేసివుంటే ఈ దశాబ్ద కాలంలో ఎంతో ప్రగతి సాధించేవాళ్లం. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరవాలి. పాలకుల కళ్లు తెరిపించేలా చేయాలి.

## చతుర్విధ ఫల పురుషార్థాలు

( చింతన )

తిరుమల,ఆగస్ట్16 ): చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడు న్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు. వర్షరుతువులో చెరువుల దగ్గర కప్పల బెకబెకలే బాగా వినిపిస్తాయి. అటువంటి సమయంలో కోకిల తన పంచమస్వరం వినిపించక మౌనంగానే ఉంటుంది. ఆ ధ్వని కాలుష్యంలో తన స్వరం వినిపించకపోవడమే మంచిదనుకుని మిన్నకుంటుంది. అంతమాత్రంచేత అది ఓడినట్లు కాదుగదా! 'అనువుగాని చోట అధికులమనరాదు' అన్న వేమన పలుకులు అక్షరసత్యాలు.

# విప్లవాత్మక జీఎస్టీపై పునరాలోచన ఏదీ ?

## ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి
## ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ విధించడం ఎంతకాలం
## మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల

న్యూఢిల్లీ,ఆగస్ట్16 ): భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జీఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి పనికి జీఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జీఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిన గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జీఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతు న్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పొరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం




ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 78ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉన్న 500 రూపాయల విలువ ఇప్పుడు పది వంద నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాళ్టి వంద నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. అందుకు క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.

# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా?

## దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం
## రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య

ముంబై,ఆగస్టు16 : రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు



మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావసరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది.

ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది.భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ,




మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.

## నేడే ఏపీయుడబ్లుజే ఆవిర్భావ దినోత్సవం ..

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):
పత్తికొండ మండలంలో ఆగస్టు 17 ఏపీ యూజే ఆవిర్భావ దినోత్సవం దినోత్సవంలో జరుపుకొనుటకు సర్వం సిద్ధం చేశామని పత్తికొండ తాలూకా ఏపీయూడబ్ల్యూజే తాలూకా



అధ్యక్షులు సాలు రంగడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాలు రంగడు మాట్లాడుతూ.... నేడు ఆవిర్భావ దినోత్సవం జరుపుటకు సంబంధించి వివిధ సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్క తాలూకా, మండల ,గ్రామ ప్రతి ఒక్క విలేకరులు పాల్గొనీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా జెండా ఆవిష్కరణ మరియు మన విలేకరుల ఉద్దేశించి వివిధ సేవా కార్యక్రమాలు చేయుటకు అందరూ సహకారాల అందించాలని తాలూకా అధ్యక్షుడు సాలరంగుడు అన్నారు.

## అనంతపురం జిల్లా ఎస్పీ మురళీకృష్ణ బదిలీ ...

### -ఆయన స్థానంలో పి జగదీష్ నియామకం

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మురళీకృష్ణ బదిలీ అయ్యారు. రాష్ట్ర



ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తూ ఆయనను ఏపీఎస్పీ విశాఖపట్నం 16వ బెటాలియను బదిలీ చేసింది. అయితే అనంతపురం జిల్లాలో అతి తక్కువ కాలం పని చేసిన ఎస్పీ జాబితాలో మురళీకృష్ణ, అమిత్ బర్దర్, గౌతమి శాలీ ఉన్నారు.

## ప్రపంచకప్ మేం నిర్వహించలేం..

### ఐసీసీకి ఊహించని షాక్ ఇచ్చిన జైషా

న్యూఢిల్లీ,ఆగస్ట్16(సూర్యవాస్తవం): మహిళల టీ20 ప్రపంచకప్ బంగ్లాదేశ్‌లో జరగనుంది. అయితే, ప్రస్తుతం బంగ్లాతో పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. దీంతో బంగ్లా ఆతిథ్యంపై ప్రశ్నలు మొదలయ్యాయి. దీనిపై ప్రస్తుతానికి ఐసీసీ కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఈ ఐసీసీ ఈవెంట్ బంగ్లా నుంచి తరలొచ్చని అంటున్నారు. ఈ క్రమంలో బీసీసీఐ కార్యదర్శి జైషా కీలక స్టేట్‌మెంట్ చేశాడు. బీసీసీఐ కార్యదర్శి జయ్ షా ప్రకారం, మహిళల టీ20 ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా లేదని తెలుస్తోంది. ఈ ఐసీసీ ఈవెంట్‌ను చేపట్టేందుకు భారత్ నిరాకరించింది. బంగ్లాదేశ్‌లో ఈ టోర్నీ అక్టోబర్‌లో టోర్నీ జరగనుంది.



విద్యార్థుల నిరసనల కారణంగా ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లవలసి వచ్చింది. ఇది తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు దారితీసింది.బంగ్లాదేశ్‌లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు మహిళల %u%20 ప్రపంచకప్‌నకు ఆతిథ్యమివ్వగల అవకాశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రాజకీయ అస్థిరత కారణంగా మరో దేశం ముందుకు రావచ్చని ఊహాగానాలు వచ్చాయి. భారతదేశం, శ్రీలంక, %ఖూజు% సాధ్యమైన ఎంపికలుగా పరిగణిస్తున్నారు.టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జై షా భారత్ నిర్ణయం గురించి చెప్పుకొచ్చాడు. మహిళల టీ20 ప్రపంచకప్‌ను భారత్‌లో నిర్వహించాలన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అభ్యర్థనను తిరస్కరించామని తెలిపాడు. వచ్చే ఏడాది మహిళల వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో టీ20 ప్రపంచకప్‌ను నిర్వహించేందుకు అవకాశాలు తక్కువగా ఉన్నాయంటూ తెలిపాడు.

## ఏపీకి పొంచి ఉన్న భారీ వర్షముప్పు

### వచ్చే రెండు రోజులపాటు కురవనున్న వర్షాలు

అమరావతి,ఆగస్ట్16(సూర్యవాస్తవం):
వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు ఆనుకుని ఉన్న ప్రాంతాల మీద అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుసంధానంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 కిమీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి



ఉన్నది. తదుపరి 2 రోజులలో ఇది ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. గంగ పరివాహక-పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌పై తీవ్ర అల్పపీడన ప్రాంతంగా మారుతుంది. ఆ తర్వాత తదుపరి 3 రోజులలో పశ్చిమ వాయువ్య దిశగా, గంగ పరివాహక-పశ్చిమ బెంగాల్, జార ండ్, పరిసర ప్రాంతాల మీదుగా పయనించే అవకాశం ఉంది. రుతుపవన ద్రోణి ఇప్పుడు ఫలోడి, బనస్థలి, శివపురి, సిధి, రాంచీ, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతం దానిని ఆనుకొని ఉన్న పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మీద ఉన్న అల్పపీడన ప్రాంత కేంద్రం గుండా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది.ఆగ్నేయ అరేబియా సముద్రం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కేరళ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక, పొరుగు ప్రాంతాలపై ఉంది. సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ వరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉన్నది. కొంకణ్ నుండి ఆగ్నేయ అరేబియా సముద్రం వరకు ఉన్న ద్రోణి, ఇప్పుడు ఉత్తర అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు దక్షిణ అంతర్భాగ కర్నాటక, పొరుగు ప్రాంతాల మీద ఉన్న ఉపరితల ఆవర్తనం మీదుగా వ్యాపించి, సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది.



## త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..
డిజైన్ల రూపకల్పన, నిర్మాణ షెడ్యూలు నిర్ణయించడం, అందుకుతగ్గ వనరులు ఏవేంకావాలో ఈ వర్క్‌షాప్‌లో ఒక స్పష్టతకు రావాలని అభిప్రాయపడింది.. ప్రధాన డ్యాం ప్రాంతం పొడవునా సీపేజీ నీటిమట్టానికి 8 మీటర్ల ఎత్తులో ఒక ప్లాట్‌ఫాం నిర్మించాలని.. దాన్నుంచి ఎప్పుడూ నీటి మట్టం 8 మీటర్ల కన్నా దిగువన ఉండేలా పంపింగ్ ఏర్పాట్లు చేయాలని బృందం స్పష్టం చేసింది.. ఈ ఏర్పాట్లు వచ్చే వానాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణానికి అవాంతరాలు కలిగించని స్థితిలో ఉండేలా చూడాలని విదేశీ నిపుణుల బృందం సూచించింది.కాగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. అప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీశారు.. ఆ తర్వాత.. పోలవరం ప్రాజెక్టు సవాళ్లపై అధ్యయనం చేసేందుకు విదేశీ నిపుణుల బృందాన్ని నియమించిన విషయం విదితమే.. ఇక, ఆ విదేశీ నిపుణుల బృందం.. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టును పరిశీలించింది.. ఇప్పుడు డిజైన్ మార్పులతో కొత్త డయాఫ్రం వాల్, ప్రధాన డ్యాం నిర్మించాలని కీలక సూచనలు చేసింది.. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల సీపేజిని పూర్తిగా నియంత్రించాలంటే ఎక్కువ ఖర్చవతుంది కాబట్టి.. వాటి జోలికి పోకుండా.. ఆ కాఫర్ డ్యాంలతోనే ముందుకు సాగాలని విదేశీ నిపుణుల కమిటీ సూచించింది.. ఇక, ఈ ఏడాది వర్షాకాలం దాటగానే పనులు ప్రారంభించేందుకు వీలుగా డిజైన్, నిర్మాణ అంశాలు చర్చించేందుకు ఒక వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని పేర్కొన్న నిపుణుల కమిటీ.. ఆ వర్క్‌షాప్‌లో ప్రాజెక్టుపై ఒక స్పష్టతకు రావాలని సూచించింది.

## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవ ఎన్నిక..

మొదటిపేజీ తరువాయి..
విడుదల చేసింది. మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగబోతున్నారు. అయితే, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి బొత్స సత్యనారాయణ రికార్డు సృష్టించారు. అయితే, బొత్స సత్యనారాయణ ఎన్నిక ప్రకటన తర్వాత విశాఖ కలెక్టరేట్ దగగర సందడి వాతావరణం కొనసాగుతుంది. జాయింట్ కలెక్టర్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత బొత్స మీడియాతో మాట్లాడుతూ.. బీ ఫామ్ ఇచ్చి పోటీకి ప్రోత్సహించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, సహకరించిన జిల్లా నేతలకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. ఉమ్మడిగా కలిసి జిల్లా అభివృద్ధికి భాగస్వాములు కావాలి కృషి చేస్తాను అని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



# రుణమాఫీ మొత్తం బోగస్

**అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు**
**అన్నదాతలను సీఎం నిండాముంచారు**
**రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు**
**రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్,ఆగస్ట్16(సూర్యవాస్తవం):
రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉ ందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉ ంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా



ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కేటీఆర్.. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని%% అలా నేను కూడా స్టోరీలు చెప్పగలనని అన్నారు. ' రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అయితడని.. మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా.. ఈయనే అయితడేమో మరి' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ట్రంప్ సరిపోతలేదని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో అని వెటకారంగా అన్నారు. మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవరని ప్రశ్నించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కూడా కేటీఆర్ స్పందించారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా మాట్లాడుతూ ఒక్క మాట అన్నానని.. అందుకే క్షమించాలని సోదరీమణులను అడిగానని చెప్పారు. తాను ముందుకొచ్చి ఆ మాట మాట్లాడానని తెలిపారు. సబితక్క, సునీతక్క, కోవా లక్ష్మక్క గురించి పనికిమాలిన మాటలు మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పే ఇంగితం గానీ, సంస్కారం గానీ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. సంస్కారం ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.సంపూర్ణ రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ప్రశ్నించారు. వంద శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై మీరు చెప్పిన మాటల్లో నిజం ఒక్క శాతం నిజం ఉన్నా సరే.. సెక్యూరిటీ లేకుండా నీ కొడంగల్ నియోజకవర్గానికి రావాలని సవాలు విసిరారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాలు వదిలేసి.. ఇంట్లోనే కూర్చుంటానని స్పష్టం చేశారు. రుణమాఫీ జరిగిందని నువ్వు చెప్పింది నిజమైతే కొడంగల్‌లో ఏ ఒక్క గ్రామంలో అయినా చర్చ పెడదామని కేటీఆర్ సవాలు విసిరారు. కొడంగల్‌లో మాత్రమే కాదని.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో చాలా ఊర్లు తిరిగి.. ఈ పచ్చి మోసాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాలును స్వీకరించాలని అన్నారు. కొడంగల్‌లో కాకుంటే ఉమ్మడి పాలమూరులోని ఏ నియోజకవర్గంలో అయినా చర్చకు రెడీనా అని తెలిపారు. నీ సొంతూరు కొండరెడ్డిపాలెంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేయాలని సవాలు విసిరారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా వంద శాతం చేశామని చెప్పుకోవడం సంపూర్ణంగా దిగజారడమే అని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆందోళనలో ఉంటే.. సంబరాలు చేసుకుంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పచ్చి మోసం, దగా అని పునరుద్ఘాటించారు. రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి మీద చీటింగ్ కేసు పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతమైనట్లు ఉంది.. అదే రేవంత్ అమెరికా టూర్ ఆ స్థాయిలో వర్కవుట్ అయినట్టు లేదు.. దీంతో ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని అన్నారు. పైగా రేవంత్ రెడ్డి లేని టైమ్‌లో తిరుపతి రెడ్డి ప్రచారం కూడా బాగానే జరిగిందని చెప్పారు. కుటుంబంలో మిగతా సభ్యులు దూసుకెళ్తున్నారనే బాధనా? తాను లేనప్పుడు భట్టి చాలా తిరిగారని భయమో? అధిష్ఠానం ఏదైనా అదిలిస్తుందేమోనని భయమో తెలియదు గానీ.. మొత్తానికి ఆ ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉ ందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారతదేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. రేవంత్‌కు సంబంధించిన అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో ఆయనలో అసహనం, ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని విమర్శించారు. దీంతో తిట్లు, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. లాగులో తొండలను తోలుతా, చెట్టుకు కట్టేస్తా, చంపేస్తా, నరికేస్తా, ఏట్ల దుంకు, గుడ్లతో గోలీలు ఆడుతా అనే మాటలు మానేయాలని రేవంత్‌కు సూచించారు. నువ్వు కాదు.. సెక్యూరిటీ లేకుండా వెళ్తే రైతులే నిన్ను ఫుట్‌బాల్ ఆడతారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ జరిగింది హరీశ్‌రావు అర్జెంట్‌గా రాజీనామా చెయ్యి అని చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని అన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందో చెప్పించాలని సవాలు విసిరారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

**అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ**
**ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ**
**పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత**

న్యూఢిల్లీ,ఆగస్ట్16(సూర్యవాస్తవం):
సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన.తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచ్చెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం



రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉ ందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్లు విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాది అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## అంత్యక్రియలకు ఆర్థికంగా సహాయం అందించిన మాజీ సర్పంచ్

పామిడి రూరల్ (సూర్య వాస్తవం):
పామిడి మండలం జి. కొట్టాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరియు జన్మభూమి కమిటీ మాజీ సభ్యుడు శంకర్ భార్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే అంత్యక్రియల కోసం తన వంతు గ 5000/- ఆర్థిక సహాయం అందించారు టీడీపీ సీనియర్ నాయకుడు, కొట్టాల గ్రామ మాజీ సర్పంచ్ గుగ్గిల్ల పుల్లయ్య కుమారుడు గుగ్గిల్ల హరి అరునాథ్ యాదవ్ .... ఈ సందర్భంగా ఆయన శంకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## అల్ అమీన్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హిందూపురం టౌన్ ఆగస్టు 16. (సూర్య వాస్తవం )
హిందూపురం పట్టణంలోని రహమత్పురం లో అల్ అమీన్ పాఠశాల లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల



కరస్పాండెంట్ రియాజ్ మరియు ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ జరిగింది విద్యార్థులు స్కూల్లో నిర్వహించిన ఆట పోటీలు వ్యాసరచన క్విజ్ కాంపిటీషన్ ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు విద్యార్థుల ప్రసంగం అనంతరం విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమం లో విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

హిందూపురం రూరల్ ఆగస్టు 16 (సూర్య వాస్తవం)
హిందూపురం రూరల్ సంతే బిదనూర్ గ్రామంలో ఉన్న జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో10 వ తరగతి పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన స్థానిక గ్రామ సర్పంచ్ లలితమ్మ, రూరల్ వైసిపి కన్వీనర్ రాము ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ముగ్గురు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు నిరుపేదల విద్యార్థులతోపాటు పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని గ్రామ సర్పంచ్ లలితమ్మ, రాము పేర్కొన్నారు తమ విద్యాభివృద్ధికి ఆర్థిక సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించిన గ్రామ సర్పంచ్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎస్సై కు సన్మానం

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపూర్ రూరల్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఈశ్వరయ్య కి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిన్న పెద్దన్న, టిడిపి నాయకులు కురుగుంట నారాయణస్వామి.ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల



అధ్యక్షులు యు రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాజేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నంపల్లి ఓబులేసు, మురళి, దిమ్మగుడి రామంజి, చిన్నోలేసు, రామకృష్ణ,సత్యమయ్య కుంటన్న, ఓబులేసు, నాగరాజు, మల్లికార్జున, హరి. తదితరులు పాల్గొన్నారు

## వీరబల్లి నూతన ఎస్సై గా. మోహన్ నాయక్

వీరబల్లి సూర్య వాస్తవం : వీరబల్లి నూతన ఎస్సైగా మోహన్ నాయక్ పదవి భాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎర్రచందనం ఇసుక గాంబ్లింగ్ వంటివి జరిగితే సహించేది లేదని ఎంతటి వారైనా వారిని శిక్షపడేలా చూస్తామన్నారు ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు



# వక్ఫ్ బోర్డు చట్టసవరణ లకు తెలుగు దేశం ప్రభుత్వం ముస్లిం సమాజానికి బాసటగా నిలవాలి

హిందూపురం టౌన్ ఆగస్టు 16. (సూర్య వాస్తవం)
హిందుపురం పట్టణం లోని జామియా మసీదు కార్యక్రమం లో పాల్గొన్న హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో హిందూపురం ముస్లిం పెద్దల అధ్యక్షతన వినతి పత్రం అందజేశారు కార్యక్రమం లో ముస్లిం సామాజిక సంఘాలు పాల్గొన్నారు ఉమర్ ఫరూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నూతన చట్టాలు అమలుపరచాలి అని ఏక గ్రీవంగా ముస్లిం సమాజానికి సంభందించిన ముస్లిం లు దానం చేసిన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం సహించమని వక్ఫ్ బోర్డ్ ఆస్తుల జోలికి రావద్దండి అని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇష్టా రాజ్యాంగా నూతన చట్టాలు అమలుపరిచి ప్రజల మనోభావాలు ప్రజాభివృద్ధి కుంటి పడే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రస్తుతం వక్ఫ్ బోర్డ్ ఆస్తులపై కన్నేసి నూతనంగా ఓ చట్టం తీసుకురావాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమని దీన్ని వెంటనే విరమించుకోవాలని అఖిలభారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ముస్లింల సంక్షేమం వారి అభివృద్ధి కోసం అప్పటి ముస్లిం దాతలు దర్గాలకు మసీదులకు బీద ముస్లిం ల అవసరాలకు కొన్ని ఆస్తులు ఇవ్వడం జరిగిందన్నారు ప్రస్తుతం అవి ప్రత్యేకంగా ప్రభుత్వ ఆధీనం లో ఉన్న వక్ఫ్ బోర్డ్ కింద ఈ ఆస్తులు ఉన్నాయన్నారు ఈ ఆస్తులు వల్ల ముస్లింలు ఆధ్యాత్మిక అభివృద్ధి తో పాటు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో దోహద పడుతున్నాయన్నారు, ఇలా ముస్లింలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఆస్తులను అంబానీ అదానీ లాంటి కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ప్రయత్నించడం పద్ధతి కాదని హితవు పలికారు దేశంలో ఉన్న 40 కోట్ల ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా చట్టం అమలుపరిస్తే ముస్లింలందరూ ఏకమై బిజెపిని గద్దె దించే వరకు పోరాడుతామని హెచ్చరించారు గతం లో హిందూపురం జామియా మసీదు కు రెండు కోట్ల యాభై లక్షల రూపాయల నిధులు వస్తే కొంతమంది ఆ నిధులు రాకుండా అడ్డుపడ్డారని అనిధుల్ని యుద్ధ ప్రతిపాదిక పై తెప్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు జామియా మసీదు పెద్దలు ముస్లిం సమాజం నాయకులు సామాజిక సేవా సంఘాలు షఫీ నూరుల్లా ఖాన్ తలహా ఖాన్ డైమండ్ బాబా అన్సార్.హిదాయత్. భేజా రియాజ్ అజ్మతుల్లా బిలాల్ అమీన్ తదితరులు పాల్గొన్నారు



# నీటిలో పెరుగుతున్న ఫ్లోరైడ్ శాతం

## అనారోగ్యం పాలౌతున్న ప్రజలు

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్ట్ -16, :



చెన్నూరు మండలం బుడ్డాయిపల్లి గ్రామానికి సరఫరా అయ్యే తాగు నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ కావడంతో స్థానిక ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 150 నుంచి 500 టిడిఎస్ వరకు ఉండవచ్చని తెలియజేస్తున్నారు .కానీ బుడ్డాయిపల్లి తాగునీటిలో 950 టిడిఎస్కు మించి చూపిస్తున్నాయని యువకులు కొందరు చేసిన టీడీఎస్ పరీక్షలో తెలియవచ్చినది .
దీని మేరకు చాలామంది కీళ్లనొప్పులతో బాధ పడుతున్నారు.టీడీఎస్ మీటర్ ద్వారా పరీక్ష చేయడంతో 500 కు మించి ఉండకూడదనేది నిపుణుల అంచనా. దీన్ని మించి పోవడంతో ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొనక తప్పడం లేదు. ఇదే పరిస్థితి మండలంలోని కనపర్తి ,కొండపేట ప్రాంతాల్లో కూడా ఉన్నట్లుప్రజల ద్వారా తెలియ వచ్చింది.కావున సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించి ప్రజలు అనారోగ్యం పాలిట పడకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రకృతి విపత్తులతో అతలాకుతలం

## ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం వరదలపాలు
## వయనాడ్ మిగిల్చిన విషాదం అపారం

న్యూఢిల్లీ,ఆగస్ట్16:
దేశవ్యాప్తంగా భారీవర్షాలు,వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వయనాడ్ సహా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లో రెండోదఫా వరదలు ఆ రాష్ట్రాలను కుంగదీస్తున్నాయి. ఎందరో వరదల్లో కొట్టుకుపోతున్నారు. సహాయక చర్యలు అందక అనేకులు ఇక్కట్లు పడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలకు వరద నష్టం విపరీతంగా ఉ ంటోంది. సాయం కోసం మళ్లీ కేంద్రం వైపు చూడాల్సిన ఆగత్యం ఏర్పడింది. దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అనేకులు నీటిలోనే చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలిం చడం, ప్రాణ నష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలం దిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక, శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. హిమాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాలు ఇంకా భారీ వర్షాలతో అల్లాడుతున్నాయి. మహారాష్ట్ర అల్లాడుతోంది. దీంతో సాయంకోసం ఇరు రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో



గడపాల్సిన దుర్గతి పట్టింది. ఇలాంటి దుస్థితి పోయేలా దేశాన్ని విపత్తు నిర్వహణా రంగంలో పటిష్టం చేసుకోవాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనం లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. వయనాడ్ విషాదం అంతాఇంతా అని చెప్పలేం. వందకు పైగానే ఆచూకీ లేదు. ఎక్కడ కొట్టుకు ఓయారో జాడలేదు. కేంద్రం విదిలింపులపై రాష్ట్రాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. విపత్తుల సమయంలో ఇలాంటి విమర్శలకు తావులేకుండా స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్న మయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. ఎంతగా నీరు వచ్చినా అంతా సముద్రం పాలయ్యింది. అన్నింటికి మించి వరదల్లో ప్రజలు మునిగినా పాలకులు వారిపట్ల కనీస దయను కూడా ప్రకటించడం లేదు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. భారీగా వరదలు వచ్చి పడ్డాయి. అనేక భవనాలు, రోడ్లు ధ్వంసం అయ్యాయి. కళ్లముందే భవనాలు, కొండచరియలు కూలిపడ్డాయి. చెట్లు కూకటి వేళ్లతో కూలాయి.
మొత్తం జలమయ మయ్యాయి. కళ్లముందే అంతా వర్షార్పణం అవుతుంటే గ్రాఫిక్ సినిమాలు తలపించేలా పరిస్థితి ఉంది. లక్షల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణ మైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి.

## మదనపల్లె ఏఎస్ఐకి అరుదైన సేవా అవార్డు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
మదనపల్లె ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ పి.చంద్రయ్యకు జిల్లాలోనే అరుదైన సేవా అవార్డు దక్కింది. ఈ సేవా అవార్డు అన్నమయ్య జిల్లాలో ఒక్క మదనపల్లెకు మాత్రమే రావడం విశేషం. సేవా అవార్డును అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి,



రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి నిన్నటి దినం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు అవార్డులతో పాటు , ప్రశంసాపత్రాలను గురువారం అందజేశారు. అదే రోజే మదనపల్లె ఏఎస్ఐ పి.రామచంద్రయ్య జిల్లా ఎస్పీ కలెక్టర్ మంత్రి చేతుల మీదుగా సేవా అవార్డును అందుకున్నారు. శుక్రవారం మదనపల్లె వారపు సంతలోని ట్రాఫిక్ లో ఉన్న అవార్డు గ్రహీత ఏఎస్ఐ రామచంద్రయ్య అన్నా క్యాంటీన్లను ప్రారంభించడానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే షాజహాన్ భాష ను ఏఎస్ఐ కలిశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాష అవార్డు గ్రహీతకు శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ చాంద్ బాషా, ట్రాఫిక్ పోలీసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం టౌన్ ఆగస్టు 16. (సూర్య వాస్తవం)
శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్



లను హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో, అదేవిధంగా పట్టణంలోని చిన్న మార్కెట్లో రెండు చోట్ల అన్న క్యాంటీన్లను బాలకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రజలకు ఆయనే స్వయంగా భోజనం వడ్డించారు. ఇందులో కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మొక్కలు నాటి స్ఫూర్తిని నింపండి

అదే భవిష్యత్ బ్యాంక్ బ్యాలెన్స్

నిజామాబాద్,ఆగస్ట్16 ):
రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మానవ మనుగడ కొనసాగుతుందని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే నాటిన వారు వాటిని సంరక్షించాలని, కొత్తగా నాటనివారు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది మన పిల్లలకు అందించే బ్యాంక్ బ్యాలెన్స్ లాంటిదని గుర్తుంచు కోవాలన్నారు. పారిశుద్యం మనందరి బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛతను పాటించాలని అన్నారు. అంటువ్యాధులు దూరంగా ఉండాలంటే ఇది తప్పదని అన్నారు. ప్రజలందరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తమ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఇంటి వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్తో దేశ రాజధాని ఢిల్లీలో నివసిస్తున్న ప్రజలు నెలల తరబడి బయటకు వెళ్లని పరిస్థితులు నెలకొంటాయని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు కూడా అదే పరిస్థితి రావద్దనే ఉద్దేశంతో మనమంతా బాధ్యతగా మెలగాలని అన్నారు. అటవీ సంపదను పెంపొందించడంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. అడవులను నరకడం వల్లనే ఇవాళ అనేక అనర్థాలు వచ్చాయని అన్నారు. ఖాళీ స్థలాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని పోచారం పిలుపునిచ్చారు. అవసరమైనన్ని మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని ఒక వేళ కొరత ఏర్పడితే ప్రత్యేక నిధులను కేటాయించి మొక్కలను కొనుగోలు చేసి సరఫరా చేస్తామన్నారు. అధికంగా మొక్కలు నాటి పర్యావరణంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలన్నారు. వంద శాతం మొక్కలను నాటి త్వరగా జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకురావాలన్నారు. మహనీయుల పేరిట మొక్కలు నాటించాలన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజులు, స్మారక దినోత్సవాలు, జయంతులు, వర్ధంతులు, మహనీయుల పేర్లతో మొక్కలు నాటితే విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. అధికారులు బాధ్యతగా పని చేస్తేనే అది విజయవంతం అవుతుందన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

### దాత రామకృష్ణ రాజు

వీరవల్లి ప్రజాసాక్షి ఆగస్టు 16
మండలంలోని గుర్రప్ప గారి పల్లె పంచాయతీ కోనేటి వాళ్ళ పల్లె ప్రాథమిక పాఠశాలలో కో నే టి వాళ్లపల్లెకు చెందిన బిజెపి నాయకులు ఆర్ రామకృష్ణంరాజు విద్యార్థులకు 25 దుప్పట్లు పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచి విజయలక్ష్మి మరియు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో



పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలలే కాక మరెన్నో అభివృద్ధి చెందుతాయని ఏ కార్యక్రమానికైనా దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేస్తే ఎంతో మంచిదని తెలిపారు అదేవిధంగా ఈ పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోనేటి వాళ్ల పల్లె ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాళ్ళు నిర్మించాలని ఆమె తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### సిద్దవటం ఎస్సై టివిఎన్ చిరంజీవి

సిద్దవటం సూర్యవాస్తవం:
అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిద్దవటం ఎస్సై టి. వి. ఎన్ చిరంజీవి తెలిపారు. సిద్దవటం పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన



మాట్లాడుతూ ఎర్రచందనం, ఇసుక అక్రమంగా తరలిస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టమని హెచ్చరించారు. ఎర్రచందనం, ఇసుకకు సంభందించిన సమాచారం తెలిస్తే ప్రజలు నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని పేర్లు గొప్యంగా ఉంచుతామన్నారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా బీట్లు ఏర్పాటు చేశామన్నారు.

## నీతికి,నిజాయితీకి నిలువుటద్దం స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి,సూర్య వాస్తవం
నీతికి,నిజాయితీకి నిర్భీతికి,నిరాడంబరతకు నిలువుటద్దం స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు. శుక్రవారం వేంపల్లి లో కోట్ల 104 వ జయంతి నీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



తులసి రెడ్డి మాట్లాడుతూ లాయరుగా, క్రీడాకారుడుగా,రాజకీయ నాయకునిగా,పరిపాలనా దక్షునిగా విజయభాస్కర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలనీ అన్నారు. ఆయన వ్యక్తిత్వం హిమాలయాలవలె ఉ న్నతమయింది.ఆయన కోట్ల రూపాయలు సంపాధించలేదు కానీ కోట్ల మంది అభిమానులను సంపాదించారన్నారు. కర్నూల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా,5 సార్లు శాసనసభ్యునిగా,6 సార్లు పార్లమెంటు సభ్యునిగా,రాష్ట్ర మంత్రిగా,కేంద్ర మంత్రిగా,2 సార్లు ముఖ్య మంత్రిగా అనేక పదవులు అలంకరించారు.పదవులే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ధ్రువకుమార్ రెడ్డి,సుబ్రమణ్యం, చెన్నకేశవ, రామకృష్ణ,అమర్, ఉత్తన్న,బాలం సుబ్బరాయుడు,వేమయ్య, వే మారాజా, వినయ్,రవి,నాగరాజు,మహబూబ్ భాషా,వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## వనిపెంట గురుకులం బాలికల స్కూల్ మౌలిక వసతుల ఏర్పాటుపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు నియోజకవర్గం లోని వనిపెంట గురుకులం బాలికల స్కూల్ మౌలిక వసతుల ఏర్పాటుపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిన్నటి రోజున వనిపెంట గురుకులం స్కూల్ నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని , వారి రక్షణ కొరకు వెంటనే స్పందించి తన సొంత నిధులతో సి సి కెమెరాలు మరియు లైట్స్ ఏర్పాటు కొరకు తగిన చర్యలు తీసుకొనటం జరిగింది.అలాగే క్రీడా ప్రాంగణం నందు జేసీబీ సహాయంతో చెట్లను తొలగించి విద్యార్థినులకు క్రీడలకు అనుగుణంగా మైదానాన్ని తయారు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా వెంటనే స్పందించి, మౌలిక వసతులు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి స్కూల్ యాజమాన్యం, విద్యార్థినులు మరియు తల్లి తండ్రులు తమ కృతజ్ఞతలు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొని , పనులను పరిశీలించటం జరిగింది.



# చిన్నారులకు భారంగా మారుతున్న స్కూల్ బ్యాగ్

### బ్యాగు బరువుతో పిల్లలకు గూని వస్తుందంటున్న నిపుణులు

### తరగతితో సంబంధం లేదు బ్యాగులు మోయాల్సిందే..

### చిన్నారులకు తప్పని తిప్పలు

### రానున్న రోజుల్లో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం

**చిన్నారులకు వారి స్కూల్ బ్యాగ్ భారంగా మారుతున్నది. బ్యాగు బరువుతో పిల్లలకు భవిష్యత్తులో గూని వచ్చే ప్రమాదం వుందని నిపుణులు అంటున్నారు. తరగతితో సంబంధం లేదతీర్చు బ్యాగులు మోయాల్సిందేనన్న ప్రవేట్ పాఠశాల తీరతో చిన్నారులకు తిప్పలు తప్పడం లేదు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం వుందని తెలిసినా నిస్సహాయ స్థితిలో తల్లి దండ్రులు. వివరాల్లోకెళితే.... ఏ బడికి వెళ్లే పిల్లలను చూసిన మోతలే మోతలు ఎక్కడికి అక్కడే చిన్నారి బాహుబలిలా తయారయి పోయారు. తరగతులతో సంబంధం లేకుండా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఫీజులు కట్టడం బాధ్యతలు మోయడంలో తల్లిదండ్రులు పోటీ పడుతుంటే వాళ్ళకి పోటీ గా పిల్లలు స్కూల్ బ్యాగ్లు ఎవరికి వారు పోటీగా అ ధిక బరువులు మోసేస్తున్నారు.**



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
పిల్లలు మోసే స్కూల్ బ్యాగ్లు వాళ్ల బరువునే మించిపోతున్నాయి. ఖాళీ బ్యాగ్ బరువే సరాసరి ఒక కిలో ఉంటుంది. అందులో క్లాస్ టెస్ట్ బుక్కులు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ లు, స్పెషల్ క్లాస్ బుక్స్, ఇలా ఇరవైకు పైగా బుక్స్ ఉంటాయి. స్కూల్ బుక్స్ బరువు మోయలేక పిల్లలు కుం గిపోతున్నారు. ఇలా బ్యాగులు మోస్తూ ఉంటే పిల్లల కు గూని వచ్చే ప్రమాదం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉ దయమే 6 గంటలకు బస్తాలాంటి బ్యాగ్ను మోసుకుంటూ ట్యూషన్ కు వెళ్తారు. మళ్లీ 8 గంటలకు స్కూల్కు వెళ్లి, సాయంత్రానికి నీరసం గా, ఒంగిపోయి ఇంటికొస్తుంటారు. స్కూల్ బ్యాగ్ పాలసీ ప్రకారం 5 వ తరగతి లోపు పిల్లలకు రెండు న్న కేజీలకు మించి బరువు ఉండకూడదు. 6 నుంచి 10 చదివే పిల్లలకు నాలుగున్నర కేజీలకు మించి బరువు ఉండకూడదు. ఒకటవ తరగతి అయిన, పదవ తరగతి అయినా మోసేది మాత్రం బారెడు. ప్రభుత్వం ఒకవైపు తరగతి కి ఎంత బరువు అనేది చెప్పినప్పటికీ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యా లు మాత్రం అవి అన్నీ పెడచెవిని పెట్టి అంతా మా ఇష్టం అంటూ వారి పని వారు చేసుకుపోతున్నారు. ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్మకూడదనే నిబంధనలను ఉన్నప్పటికీ ఆ నిబంధనలు బేకతార్ చేస్తూ ఇష్టారాజ్యంగా పాఠ్యపుస్తకాలు స్కూలు యూ నిఫాంలో ఇవన్నీ విద్యాశాఖ అధికారులకు తెలిసిన మామూలు మత్తులో తొలగుతూగుతూ వారికి వతా సు పలుకుతుండడంతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి పేరుతో పుస్తకా లు ఇవ్వడంతో అవి కూడా పిల్లలకు ఒక బరువై పోయాయి, ఇలా బరువు ఉ న్నబ్యాగులు తలకు తగిలించుకొని వెళ్లడంతో తలనొప్పులు కూడా పిల్లలకు వస్తున్నాయని తల్లిదండ్రులు తలకు తగిలించుకొని వెళ్లేటప్పుడు ఆ బరువు తలలోని నరాలపై పడి కళ్ళు కూడా సరిగా కనిపించకుండా పోయే ప్రమాదం కూడా ఉందని వారు అంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం తరగతి ఫీజు వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని చెప్పినా సరే యాజమాన్యాలు అధికారులకి చేతులు తడిపి వారి నోళ్ళు మూయించేస్తున్నారు. ఏది ఏమైనా ఎడ్యుకేషనల్ అధికారులు మాత్రం అధిక బ్యాగ్ ల బరువు విషయంలో జోక్యం చేసుకోకపోతే విద్యార్థులు రానున్న రోజులలో ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని క నీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నీ స్కూళ్లకు తరగతి తగ్గ పుస్తకాలు వారి బ్యాగ్ బరువులు తగ్గించే చర్యలు తీసుకుంటారని పలువురు విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నాయి.

## మైదుకూరు ఎర్ర చెరువుకు నీటిని త్వరగా నింపే ప్రయత్నాలు

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు ఎర్ర చెరువుకు నీటిని త్వరగా నింపే ప్రయత్నాలు ముమ్మరం



చేసిన అధికారులు టిడిపి నాయకులుబోర్లకు నీళ్లు రాకపోవడంతో తీవ్ర నీటి ఎద్దడికి గురవుతున్న మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలు ఎస్ ఆర్ 2 నుండి ఎర్ర చెరువుకు నీరు వచ్చే మార్గమధ్యంలో అనేక చోట్ల నీటిని తెంపి చెరువులకు, పొలాలకు మళ్లించిన రైతులు ఉదయం 6 గంటల నుండి కాలువ వెంబడి పరిశీలన చేపట్టిన మున్సిపాలిటీ తెలుగు గంగా



ఏఈలు కిరీటి, నాగిరెడ్డి టిడిపి నాయకులు ఏపీ రవీంద్ర మున్సిపాలిటీ సిబ్బంది. కాలువ వెంబడి అనేక చోట్ల నీటిమళ్లింపును నిలుపుదల చేసి ఎర్ర చెరువుకు సజావుగా నీరు సాగేలా చర్యలు చేపట్టిన అధికారులుమరో రెండు రోజుల్లో మైదుకూరు ఎర్ర చెరువుకు నీరు వచ్చేలా మరింత నీటిని విడుదల చేసి ప్రవాహం పెంచుతామని తెలిపిన ఏ ఈ నాగిరెడ్డి వారం రోజుల్లో ఎర్ర చెరువుకు నీటిని పూర్తిస్థాయిలో నింపి మైదుకూరు మున్సిపాలిటీ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపిన అధికారులునీటిని మళ్లించిన గ్రామస్తులకు మైదుకూరు మున్సిపాలిటీ నీటి ఎద్దడి సమస్యను తెలియజేసి వారిని సమన్వయపరిచి నీటిని ఎర్ర చెరువుకు సాగేలా చేసిన మున్సిపాలిటీ అధికారులు టిడిపి నాయకులను ప్రశంసించిన మున్సిపాలిటీ ప్రజలు ప్రశంసించడం జరిగింది.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### – రూరల్ సీఐ బి. బాలమద్దిలేటి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ బి. బాలమద్దిలేటి తెలిపారు. శుక్రవారం స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే గట్టి చర్యలు చేపడతామని,



అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడిన కఠిన చర్యలు చేపడతామని వివరించారు. గతంలో ఈయన కడప జిల్లా పులివెందుల రూరల్ సీఐ గా పనిచేసి బదిలీపై ప్రొద్దుటూరుకు విచ్చేశారు.

## బాలికల చట్టాలపై అవగాహన కార్యక్రమం

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు మండలంలోని ఎస్టీ మినీ గురుకులం పాఠశాల నందు పాలల సంరక్షణ అధికారి రామలక్ష్మి బాలికల చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ గురించి



,భేటీ బచావో భేటీ బడావో మిషన్ శక్తి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం , కిషోర్ బాలికల ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రభుత్వం కల్పించిన చట్టాలను ఉపయోగించుకుని 1098 , 112 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేసి రక్షణ కూడా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శిరీష, మహిళా పోలీస్ కృష్ణవేణి, ఏఎన్ఎంలు ఆశ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేనాటి సూర్య చంద్రుల గడ్డపై నుంచే రెడ్ల ఐక్యతను చాటుదాం.

### –అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

దువ్వూరు, సూర్య వాస్తవం :
భారతదేశంలోని రెడ్లను ఐకమత్యం చేసేందుకు కృషి చేస్తున్నామని,పౌరుషానికి, త్యాగానికి, దానధర్మాలకు రెడ్డి కులం ముందుంటుందని, పార్టీలకు అతీతంగా రెడ్డి జాతిని, జాగృతం చేసేందుకు పని చేస్తున్నామని, రేనాటి సూర్య చంద్రులు పుట్టిన గడ్డ నుంచే రెడ్ల ఐక్యతను చాటుదామని అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లా కన్వీనర్ నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరులో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం మండల కేంద్రమైన ఉ య్యాలవాడ గ్రామంలో రేనాటి సూర్య చంద్రులైనా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అన్నదాత ప్రభువు అయిన బుడ్డా వెంగళరెడ్డి పురాతన ఇల్లు,గ్రామము, ఊరి వాకిలి,



కోటలను,అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక బృందం నాయకులురాష్ట్ర కన్వీనర్ సురేంద్ర రెడ్డి,కో కన్వీనర్ వేమా భరత్ రెడ్డి, గుంటూరు జిల్లా కన్వీనర్ రామకృష్ణరెడ్డి, అనంతపురం జిల్లా కన్వీనర్ పి.రామకృష్ణరెడ్డి,కర్నూలు జిల్లా కన్వీనర్ సుహాసినిరెడ్డి తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి వరకు మాత్రమే కొన్ని రెడ్ల సంఘాలు పనిచేస్తున్నాయని,వాటిని రెడ్ల హక్కుల కోసం పనిచేస్తున్న కొన్ని రెడ్ల సంఘాలను కలుపుకొని పార్టీలకు అతీతంగా ఒకే వేదిక పైకి తీసుకొని వచ్చి రెడ్ల హక్కులు, భవిష్యత్,రెడ్డి జాతిని కాపాడుకునేందుకు అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక పనిచేస్తుందని, అందులో భాగంగా సెప్టెంబర్ 1వ తేది ఆదివారం నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గం, ఉయ్యాలవాడలో అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని రెడ్ల సంఘాల ప్రతినిధులు,రెడ్డి కుల బంధువులు అందరూ రాజకీయాలకు అతీతంగా,ఈ సమావేశంకు తరలిరావాలని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి, రెడ్ల సంఘాలను,రెడ్ల ప్రజా ప్రతినిధులు, ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు.

## రూ.2.82 లక్షలు పలికిన నిత్యపూజ స్వామి తలనీలాలు

### రూ. 1.28 లక్షలు పలికిన తాత్కాలిక షాపు

సిద్దవటం సూర్యవాస్తవం
నిత్యపూజ స్వామి ఆలయానికి సంబందించి శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో రూ.2.82 లక్షలకు తలనీలాలను గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన డి మనోహర్ దక్కించుకున్నారు. అలాగే తాత్కాలిక షాపుకు జరిగిన వేలం పాటలో 1 లక్ష 28 వేల రూపాయలకు సిద్ధవటం వాసి కూన విజయభాస్కర్ దక్కించుకున్నారు. మండలకేంద్రమైన సిద్ధవటం రంగనాథ స్వామి ఆలయంలో ఎండోమెంట్ కార్య నిర్వహణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో నిత్యపూజ స్వామి తలనీలాల వేలంపాటను నిర్వహించారు. వేలం పాటలో గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన డి మనోహర్, రూ. 2 82 లక్షలు హెచ్చుపాట దారుడిగా విడిదినాలకు ప్రతి సోమవారం వెళ్లే భక్తుల తలనీలాల వేలం పాట దక్కించుకున్నారు. ఆలయ ఈవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేలం పాట శివరాత్రి 2025, 3 రోజులు, కార్తీక మాసం 2024, మినహాయించి విడుదినాల్లో ప్రతి సోమవారం వెళ్లే భక్తులకు తలనీలాల వేలం పాట జరిగిందని గత ఏడాది రూ. 2.75 లక్షలు రూపాయలకు దక్కించుకోగా ఈ ఏడాది రూ. 2.82 లక్షలకు దక్కించుకోవడం జరిగిందన్నారు. అలాగే తాత్కాలిక షాపు జరిగిన వేలంపాటలో సిద్ధపటం వాసి కూన విజయభాస్కర్ రూ. 1.28 లక్షలు లక్షల పాట పాడి హెచ్చుపాట దారుడిగా పాట దక్కించుకున్నారన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాటూరు కొండారెడ్డి, రాజంపేట ఇన్స్పెక్టర్ శివయ్య, ఆలయ సిబ్బంది చంద్ర, సిద్ధవటం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## స్వా తంత్ర దినోత్సవ సందర్భంగాఎస్పీ నుండి ఉత్తమ అవార్డు అందుకున్న ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ అనిత కుమారి

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 16

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఉమెన్ కానిస్టేబుల్ గా పని చేయు టి. అనిత కుమారి 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 న చిత్తూరు పోలీస్ గ్రౌండ్లో ఎస్పీ మణికంఠ



చందోలు చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. తాను పనిచేస్తున్న బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ దారులకు అందుబాటులో ఉండి వారి పట్ల మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, తాను పనిచేస్తున్న డ్యూటీ పట్ల గౌరవించి సమయాను భావంతో ప్రజలకు సేవ చేయటం పట్ల తనకు ఈ గౌరవం దక్కిందని టి.అనిత కుమారి పేర్కొన్నారు. తమ స్టేషన్ నుంచి ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న టి అనిత కుమారిని సీఐ యు. లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది అభినందించారు.

## ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న, అనధికార బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించండి

నగరంలో కమిషనర్ డా. జె అరుణ విస్తృత తనిఖీలు

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 16 :

నగరంలో రోడ్డుపైకి వచ్చిన, ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న, అనధికార




బ్యానర్లు, ఫ్లెక్సీలు సత్వరం తొలగించాలని కమిషనర్ డా. జె అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని రోడ్లపై ఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రమాదకరంగా ఉన్నాయని సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు రావడంతో.. శుక్రవారం ఉదయం కమిషనర్ నగరంలో ప్రధాన రహదారులు, కూడళ్లలో విస్తృతంగా నిర్వహించారు. కొంగారెడ్డిపల్లి కలెక్టర్ బంగ్లా రోడ్డు, గాంధీ సర్కిల్, సంతపేట, ఎమ్మెస్సార్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో బ్యానర్ల తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. కూడళ్లు, ప్రధాన రహదారులు, వీధుల్లో రోడ్డుపైకి వచ్చిన బ్యానర్లు, ట్రాఫిక్ అంతరాయం కలిగించే, అనధికార బ్యానర్లను సత్వరం తొలగించాలని టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నగరంలో బ్యానర్లు, ఫ్లెక్సీల ఏర్పాటు కోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. తనిఖీల్లో భాగంగా కమిషనర్ కార్మికులతో మాట్లాడారు. పనులు చేసే సమయంలో యూనిఫామ్, ఆప్రాన్, చేతికి గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలన్నారు. గురువారం పంపిణీ చేసిన ఆప్రాన్లు, ఇతర వస్తువులు సరిపోయాయా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, టౌన్ ప్లానింగ్, అధికారులు పాల్గొన్నారు.

## ముడుక్కు మారి అమ్మన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు

చిత్తూరు సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 16 : చిత్తూరు నగరంలోని పెద్ద హరిజనవాడలో వెలసిన ప్రముఖ ముడుక్కు మారి అమ్మన్ ఆలయంలో ఆడి నెల చివరి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఉదయ్ కుమార్ మాజీ కార్పొరేటర్ రాణమ్మలు మాట్లాడుతూ 5 వ శుక్రవారం ఈ ఆలయంలో ఆడి నెలలు పురస్కరించుకొని ప్రతి ఏడాది ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు ఇందులో భాగంగా ముడుక్కు మారి యమన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగా చివరి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారిని పుష్ప పల్లకిలో చిత్తూరు నగరంలోని హైరోడ్డు, ఎంజీఆర్ వీధి, పోనియమ్మన్ గుడి వీధి ,పాత బస్టాండు చర్చి వీధిల్లో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి సేవలు భక్తులు పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

## రైల్వే కోడూరు రూరల్ సీఐగా పి వెంకటేశ్వర్లు:

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)



రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి, చిట్వేలి మండలాలకు చెందిన శుక్రవారం పి వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదము మోపుతామని ఆయన అన్నారు. ముఖ్యంగా గంజాయి పేకాట తదితర జ్యూధ క్రీడలు మానుకోవాలని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి వి ఆర్ కు బది అయినట్లు తెలిసింది.

## స్వతంత్ర సమరయోధులు గౌతు లచ్చన్న గౌడ్ 115 వ జయంతి వేడుకలు

బంగారుపాలెం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 16:

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం లో గాజుల పల్లె రోడ్డు రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా గల బీసీ కార్యాలయంలో గౌతు లచ్చన్న గౌడ్ 115 వ జయంతి వేడుకలు శుక్రవారం గౌడ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా చిత్రపటానికి పూజలు చేసి బారీ కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర గౌడ సంఘ కార్యదర్శి బుస్సా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, మండలంలో ఇదివరకే పోలీస్ స్టేషన్ సమీపంలో గౌతు లచ్చన్న గౌడ్ విగ్రహానికి స్థలం కేటాయించారని, గతంలో శంకుస్థాపన కూడా ప్రారంభం జరిగిందని, కానీ గత ప్రభుత్వం ఈ విషయాన్ని గాలికి వదిలేసారని, ప్రస్తుత ప్రభుత్వం అయినా దీనిపై చర్యలు తీసుకుని ఆ స్థలంలో విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆయన కోరారు. ఏపీ రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహేంద్ర గౌడ్ మాట్లాడుతూ, గౌతు లచ్చన్న జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని, జిల్లా మండల



కేంద్రాల్లో విగ్రహాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, గౌతు లచ్చన్న జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్, మండల ఈడిగ సంఘ అధ్యక్షులు ఎల్లప్ప గౌడ్, జిల్లా గౌడ యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళి గౌడ్ , జిల్లా సాధికారిక ఈడిగ సభ్యులు రెడ్డప్ప గౌడ్, తెలుగు నాడు మండల గీత కార్మిక సంఘ అధ్యక్షులు రాజమాణిక్యం, మండల గౌడ సంఘ సభ్యులు గోపి, బాలాజీ, చంద్రశేఖర్, సుధాకర్,నాగరాజు, హరి, గజేంద్ర, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం ఆగస్టు 16 సూర్య వాస్తవం

ఐదేళ్ళ వైసీపీ పాలనలో సామాన్యుడు ఎన్నో



కష్టాలుమమ్మ్టథ పడ్డారని, పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డి.ఎస్.పి కార్యాలయ సమీపంలో నూతన అన్న క్యాంటీన్ ను స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం, పిఏ మనోహర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుమారు 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రానున్న రోజులు మరిన్ని అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. అన్న క్యాంటీన్ లో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటల రూ. 5 కు నాణ్యమైన భోజనం పేదలకు అందుబాటులో ఉంటుందన్నారు.హాాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్



ట్రస్టీ నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్ కు కోటి రూపాయిలు విరాళాన్ని అందజేశారన్నారు. దాతలు ముందుకు వస్తే ప్రభుత్వానికి భారం తగ్గుతుందని దాతలు ముందుకొచ్చి అన్న క్యాంటీన్లకు సహకరించాలని కోరారు. అన్న క్యాంటీన్ కోసం దాతలు https://annacanteenstrust.ap.gov.in ఈ సైట్ ద్వారా చెల్లించాలని కోరారు.

## నేటి మన స్వాతంత్ర్య సంబరం ఎందరో సమరయోధుల త్యాగఫలం

చెన్నూరు కడప జిల్లా ఆగస్టు 16

మాతృభూమి కోసం తన ధన,మాన ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డలను ,మన స్వేచ్ఛ స్వాతంత్ర కోసం అశువులు బాసిన సమరయోధులను స్మరించుకుంటూ బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బీరం పాఠశాల ఆవరణలో శుక్రవారం ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి రావడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథి జాతీయ జెండా పతాక ఆవిష్కరణ గావించారు. తదుపరి జాతిపిత, భారత స్వాతంత్ర పోరాటానికి ముఖ్యుడైనటువంటి మహాత్మా గాంధీ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ముఖ్య అతిథి మాట్లాడుతూ ఎందరో సమరయోధుల పోరాట బలం,అమరవీరుల త్యాగఫలం బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం, సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకొని, భరతజాతి విముక్తి పొందిన చరిత్రత్మాకమైన రోజు ఈ రోజు అని అన్నారు, అలాంటి మహానుభావులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర




దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేసి వారిలో జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించాలని తెలిపారు. అలాగే వైద్యరంగంలో వేదకాలం నుండి పేరు ప్రఖ్యాతలుగాంచిన దేశం మనదని,ప్రతి విద్యార్థి కూడా దేశం కోసం దేశభక్తి కలిగి ఉండాలని,విద్యార్థులు బాగా చదువుకొని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని తెలిపారు. అలాగే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నటువంటి యోధుల గురించి విద్యార్థులకు వారు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని అలరించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల నివారణకు చర్యలు

ప్రజల్లో చైతన్యం వచ్చేలా కార్యక్రమం

విజయవాడ,ఆగస్ట్16:

గ్రామల్లో అంటువ్యాధుల నివారణకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటు న్నారు. ఇటీవలి వర్షాలకు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు తీసుకున్నారు. పచ్చదనానికి తోడు పరిశుభ్రతతో ప్రజలకు వైద్యం చేరువ చేసే కార్యక్రమం ఊపందుకుంది.

చంద్రబాబు అధికారం చేపట్టాక వరుస సమీక్షలతో కార్యక్రమాలను పట్టాలకు ఎక్కించే ప్రయత్నంలో ఉన్నారు. ఆస్పత్రుల్లో పెద్ద ఎత్తున వసతుల కల్పనతో పరిస్థితి మారుతోంది. వ్యాధి నిరోధక టీకాలైన మిజిల్స్, రుబెల్లా తదితర వ్యాక్సిన్ల ద్వారా వ్యాధినివారణకు ప్రభుత్వం నడుం బిగించింది. నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సుగల పిల్లలకు మిజిల్స్, రుబెల్లా, తట్టు టీకాలను వేయించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. గతంలో వేయించిన పిల్లలకు వ్యాక్సినేషన్ డ్రైవ్లో అదనపు డోసును వేయించవచ్చని వైద్యాధికారులు స్పష్టం చేశారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో పాటు జిల్లా వైద్యాధికారులు వ్యాక్సినేషన్ పై ప్రచారం జరుపుతున్నారు. జిల్లాల్లోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, బస్తీల్లో పోస్టర్లు, కరపత్రాలతో పాటు అవగాహన సదస్సుల ద్వారా టీకాలపై ప్రచారం, అవగాహన కల్పించారు. వ్యాధులు వచ్చిన తరువాత దవాఖానలకు పరుగెత్తడం కంటే రోగాలు రాకుండా ముందుజాగ్రత్త పడడమే ఉత్తమమని, అందుకోసం వ్యాధినిరోధక శక్తిని పెంచే టీకాలు వేయించాలని వైద్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటుందని పలు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు చెబుతున్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు వ్యాక్సినేషన్ చేయించుకోవడం, ఒక వేళ రోగాలు వ్యాపిస్తే వాటిని ప్రారంభదశలోనే గుర్తించి, సరైన చికిత్స చేయడం తదితర వాటిపై వైద్యాధి కారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టీకాల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, వాటిపై ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోనవసరంలేదని వైద్యాధికారులు స్పష్టం చేశారు. గతంలో వేయించుకున్నవారు మళ్లీ వేయించుకోవచ్చని సూచిస్తున్నారు.



## వడ్డెర కులస్తులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది

వడ్డెర విద్యావంతుల చైతన్య సదస్సులో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, సూర్య వాస్తవం

రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులకు అన్ని విధాల అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని అజయ్ ఫంక్షన్ హాల్ నందు వడ్డెర విద్యావంతుల చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి





రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులకు అన్ని విధాల అండగా ఉంటూ వారి హక్కులను తప్పక అమలు చేస్తుందన్నారు. వడ్డెరలకు గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో మీరు ఇచ్చిన సహాయ సహకారాలు ఎన్నడు మరువలేనని మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. మీ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత తమదని వారికి హామీ ఇచ్చారు. రాబోయే రోజులలో మనమందరం సమన్వయంతో పార్టీ బలోపేతానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా వడ్డెర కుల సంఘ పెద్దలు మంత్రివర్యులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వడ్డెర సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ కేసు నమోదు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం (అన్నమయ్య జిల్లా)

లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ పరిధిలోని రామాపురం మండలం కల్పనాయిని చెరువు,మంగళంపల్లి చెరువు నుంచి శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా దాడులు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై జబీబుల్లా తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించగా రామాపురం మండలం నుంచి మూడు ట్రాక్టర్లతో రాయచోటికి ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని ఒక్కొక్క ట్రాక్టర్ కు పదివేల రూపాయలు అపరాధ రుసుము వేశామని ఆయన తెలిపారు.అక్రమంగా ఎవరైనా ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్సి నాగరాజు, ఈ హెచ్ సి వి.ఆర్ మోహన్ రెడ్డి ,జగదీశ్వర, నాగేంద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ : సీఐ

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మదనపల్లె తాలూకా నూతన సిఐ కళా వెంకటరమణ తెలిపారు. మదనపల్లె మండలంలోని అంకిశెట్టిపల్లి పంచాయతీ, చిప్పిలి సమ్మర్ స్టోరేజీలో




ఇసుకను తవ్వి బెంగుళూరు మార్గం నుంచి మదనపల్లెకు శుక్రవారం ట్రాక్టర్లలో అక్రమంగా తీసుకొస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే తనతో పాటు ఎస్సై పీవీ రమణ సిబ్బందితో వెళ్లి, స్థానిక బెంగళూరు రోడ్డులోని చిప్పిలి సమ్మర్ స్టోరేజీ నుంచి మదనపల్లెకు అక్రమంగా తీసుకొని తీసుకు వస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లకు అనుమతిలేదని గుర్తించి, వాటిని సీజ్ చేశామని సీఐ తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా..

మదనపల్లె తాలూకా నూతన సిఐ కళా వెంకటరమణ

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :



శాంతిభద్రతల పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మదనపల్లి తాలూకా నూతన సిఐ ఎన్. కళా వెంకటరమణ తెలిపారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేస్తున్న ఎన్ శేఖర్ బదిలీపై అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లారు. ఆయన స్థానంలో మదనపల్లె తాలూకా నూతన సిఐగా శుక్రవారం ఉదయం కళా వెంకటరమణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడపాలని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే సర్దుబాటుతో పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు ఉంటే నేరుగా తనను ప్రజలు కలవవచ్చు అన్నారు. వీలైనంతవరకు వ్యసనాలకు బానిసలు కాకుండా నాటు సారా, ధూమపానం, మట్కా లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదన్నారు. నూతన సిఐని పలువురు నేతలు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి పరిచయం చేసుకున్నారు.

# తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్

తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.



# ఆర్ఆర్ఆర్‌లో రామ్‌చరణ్ నటన అదుర్స్

## ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో ప్రశంసలు

భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రామ్ చరణ్ , ఎన్టీఆర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పలువురు హాలీవుడ్ ప్రముఖులు గతంలో ఈ సినిమాను ప్రశంసించగా.. తాజాగా ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో.. రామ్ చరణ్‌ను మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోను ఆయన అభిమానులు షేర్ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌లో 'ఆర్ఆర్ఆర్' పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్'లో మెయిన్ హీరో రామ్ చరణ్ నటన అద్భుతం. ఎంట్రీ సీన్, ఎమోషనల్ సన్నివేశాల్లో బాగా నటించారు. యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నారు' అని ప్రశంసించారు. ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా '2022లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డుల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనుండగా.. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మరో సినిమాపై చిరు దృష్టి

కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తున్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.



# అనిల్ రావిపూడితో వెంకటేశ్ సినిమా

వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్, దిల్‌రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3' సినిమాల తర్వాత ఈ ముగ్గురి కాంబోలో వస్తున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ చిత్ర సెట్లోకి వెంకటేశ్ అడుగు పెట్టారు. ఈ మేరకు చిత్ర బృందం ఓ మేకింగ్ వీడియోని పంచుకుంది.

దీన్ని బట్టి ఈ ప్రస్తుత షెడ్యూల్‌లో వెంకీతో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై కుటుంబ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. తన అందమైన భార్య.. మాజీ ప్రియురాలు మధ్య జరిగే క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీత మందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.








# మరో ఏడాది జాతీయ క్రికెట్ అకాడమీ అధిపతిగా పదవీకాలం పొడిగింపు

భారత మాజీ బ్యాట్స్‌మెన్ వీవీఎస్ లక్ష్మణ్ జాతీయ క్రికెట్ అకాడమీ అధిపతిగా కొనసాగనున్నారు. ఆయన పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించనున్నారు. లక్ష్మణ్ మూడేళ్ల కాంట్రాక్ట్ వచ్చే నెల సెప్టెంబర్‌తో ముగియనుంది. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్‌కు అతను ఓ ఫ్రాంచైజీకి ప్రధాన కోచ్‌గా మారవచ్చని గతంలో వార్తలు వచ్చాయి. అయితే., ఈ అవకాశాలన్నింటినీ తిరస్కరిస్తూ.. ఎన్‌సీఏ చీఫ్‌గా తన పదవీకాలాన్ని పొడిగించే ప్రతిపాదనను లక్ష్మణ్ అంగీకరించారు. ఆయనతో పాటు ఆయన సహచరులు సితాన్షు కోటక్, సాయిరాజ్ బహుతులే, హృషికేశ్ కనిత్కర్ ల పదవీకాలం కూడా పొడిగించనున్నారు. 2021లో సౌరవ్ గంగూలీ బిసిసిఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు లక్ష్మణ్‌కు ఎన్‌సిఎ అధిపతిగా మారారు.ఇకపోతే., ఇప్పుడు ఎన్‌సిఎ కొత్త క్యాంపస్ కి మారనుంది. అంతకుముందు చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించారు. ఈ అత్యాధునిక %చీజూా% కాంప్లెక్స్‌లో 45 ఇండోర్ పిచ్‌లతో సహా కనీసం 100 పిచ్‌లు ఉంటాయి. ఈ సదుపాయంలో మూడు అంతర్జాతీయ పరిమాణ మైదానాలు, ఆధునిక పునరావాస కేంద్రం, వసతి సౌకర్యాలు, ఒలింపిక్ పరిమాణ కొలను ఇలా అనేక ఇతర సౌకర్యాలు ఉన్నాయి. జాతీయ క్రికెట్ అకాడమీలో ఈ పనులన్నీ చివరి దశలో ఉన్నాయి.

వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఆటగాళ్లకు ఈ సదుపాయాలన్నీ లభించే అవకాశం ఉంది.లక్ష్మణ్ కంటే ముందు రాహుల్ ద్రవిడ్ %చీజూా% బాధ్యతలు చేపట్టారు. 2021లో ద్రవిడ్‌ను టీమ్ఇండియా ప్రధాన కోచ్‌గా నియమించిన తర్వాత ఎన్‌సీఏ బాధ్యతలను లక్ష్మణ్‌కు అప్పగించారు.

ఎన్‌సిఎలో ఆయన మొదటి మూడు సంవత్సరాల పదవీకాలంలో.. నిర్వహణ, క్రీడాకారుల పునరావాసం, కోచింగ్ కార్యక్రమాలు, సీనియర్ టీమ్ %-% జూనియర్ జట్లతో మహిళల క్రికెట్ కోసం లక్ష్మణ్ గొప్ప రోడ్ మ్యాప్ ను రూపొందించారు.

# అదే నాకు అసలైన గేమ్: కోహ్లీ

ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన క్రికెటర్లలో విరాట్ కోహ్లీ ఒకడు. అన్ని ఫార్మాట్లలో నిలకడ, దూకుడు శైలి, నాయకత్వ లక్షణాలు క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాయి. ఆట పట్ల విరాట్‌కు ఉన్న అభిరుచి, అంకితభావం అతన్ని క్రికెట్‌లో అత్యంత ఉన్నత శిఖరాలకు చేర్చాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులు బద్దలు కొట్టిన విరాట్.. ఒకానొక దశలో గడ్డుకాలాన్ని ఎదుర్కొన్నాడు. మూడేళ్ల పాటు ఏ ఫార్మాట్‌లోనూ సెంచరీ చేయలేదు. ఆపై తిరిగి పుంజుకున్నాడు. అందుకే విజయాలను మాత్రమే కాకుండా.. క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండటం చాలా ముఖ్యమని కోహ్లీ అంటున్నాడు. విరాట్ కోహ్లీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ%ొ% 'జీవితం లేదా కెరీర్ ఏదైనా సరే గొప్పగా లేనప్పుడు ఎలా స్పందిస్తారు?, వాటిని ఎదుర్కొని ఎలా ముందుకుసాగుతారు? అనే విషయాలు చాలా సున్నితమైనవి. ఫలితాలు మనకు అనుకూలంగా రానప్పుడు ఏ పనీ చేయలేం. ప్రాక్టీస్‌కు చేద్దామని కానీ.. జిమ్‌లో కసరత్తులు చేద్దామని కానీ ఆసక్తి ఉండదు. జీవితంలో కేవలం విజయం సాధించినప్పుడు సంబరాలు చేసుకోవడమే కాదు క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండాలి. ఎప్పుడూ కఠినంగా శ్రమించాలి. సక్సెస్‌తో సంబంధం లేకుండా కష్టపడాలి. నావరకైతే అదే అసలైన గేమ్. ఇదంతా దేవుడి పరీక్షగా భావించాలి. ఉన్నత స్థాయిలో కష్టపడకపోతే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేం' అని అన్నాడు.2020, 2021, 2022లో విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యాడు. దాదాపు మూడేళ్ల పాటు ఏ ఫార్మాట్‌లోనూ సెంచరీ చేయలేదు. హాఫ్ సెంచరీలు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించినా.. సెంచరీ లేదని చాలా విమర్శలు వచ్చాయి. చివరిగా 2022 టీ20 ప్రపంచకప్‌లో శతకం చేశాడు. ఆ తర్వాత అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అద్భుత హాఫ్ సెంచరీ చేశాడు. ఇటీవల శ్రీలంకపై వన్డే సిరీస్ ఆడిన విరాట్.. ప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం వచ్చే నెలలో స్వదేశానికి రానున్నాడు.



# షమీ పునరాగమనం చేసేనా?

శ్రీలంకతో సిరీస్ తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లపై కన్నేసింది. ఇరు జట్ల మధ్య ఈ సిరీస్ ప్రారంభం కావడానికి ఇంకా నెల రోజుల సమయం ఉంది. శ్రీలంకలో జరిగిన టీ20 సిరీస్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. ఆ తర్వాత వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ జట్టు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. టీ20, వన్డే తర్వాత ఇప్పుడు టెస్టు క్రికెట్ వంతు వచ్చింది. బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో 2 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. భారత కొత్త ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌కి ఇదే తొలి టెస్టు సిరీస్. దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని గంభీర్ జట్టులోని ప్రధాన ఆటగాళ్లను కోరాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా మినహా ప్రధాన ఆటగాళ్లందరూ దులీప్ ట్రోఫీలో ఆడనున్నారు. గాయం కారణంగా మహ్మద్ షమీ ఈ టోర్నీలో ఆడడం లేదు. భారత్ చివరిసారిగా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో తలపడింది. ఆ జట్టులో ఉన్న చాలా మంది ఆటగాళ్లకు

బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు అవకాశం



లభించదు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో టీమిండియా సభ్యులుగా ఉన్న నలుగురు ఆటగాళ్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం. వీరికి బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో అవకాశం లభించదు.ఈ ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రజత్ పాటిదార్ అరంగేట్రం చేశాడు. సిరీస్‌లోని 3 మ్యాచ్‌ల్లో అతనికి అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 3 టెస్టుల 6 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 32, 9, 5, 0, 17, 0 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ పునరాగమనం తర్వాత మళ్లీ పాటీదార్‌కు అవకాశం దక్కే అవకాశం చాలా తక్కువ.ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ దేవదత్ పడిక్కల్ కూడా అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కించుకున్నాడు. ధర్మశాల టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ 65 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్ ఉన్నప్పటికీ, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో పడిక్కల్ తన స్థానాన్ని సంపాదించుకోలేకపోవచ్చు. భారత్ తరపున 7 టెస్టు మ్యాచ్‌లు ఆడిన కేఎస్ భరత్ ఎంపిక కావడం కష్టం. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టెస్టు మ్యాచ్‌లలో అతనికి అవకాశం లభించింది. కానీ, అతను విఫలమయ్యాడు. ఈ కారణంగా ధృవ్ జురెల్‌కు ప్లేయింగ్-11లో చోటు కల్పించారు. కారు ప్రమాదం తర్వాత రిషబ్ పంత్ ఫిట్‌గా తిరిగి వచ్చాడు. టెస్టు జట్టులో అతని ఎంపిక ఖాయమని భావిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కేఎస్ భరత్ బయటకు వెళ్లాల్సి రావచ్చు. ఇంగ్లండ్ తో రాంచీ టెస్టులో అరంగేట్రం చేసిన ఆకాశ్ దీప్ కు ఎంపిక కావడం కష్టమే. మహ్మద్ షమీకి గాయం కారణంగా ఆకాష్ ఎంపికయ్యాడు. గాయం తర్వాత షమీ నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో శిక్షణ తీసుకుంటున్నాడు. షమీ పునరాగమనం చేస్తే ఆకాష్ దీప్ బయటకు వెళ్లాల్సి ఉంటుంది.



# ఐసీసీ ర్యాంకుల్లో టాప్ లో బాబర్ అజామ్

**ఆడకపోయినా ఐసీసీ ర్యాంకులను కేటాయిస్తున్నట్లుంది**
**పాక్ మాజీ ఆటగాడు బసిత్ అలీ విస్మయం**

ఐసీసీ ర్యాంకుల్లో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. వన్డే ఫార్మాట్‌లో అతడిదే టాప్ ప్లేస్. అయితే, దాదాపు ఎనిమిది నెలల నుంచి 50 ఓవర్ల క్రికెట్ ఆడని బాబర్ ఇంకా మొదటి ర్యాంకులో ఉండటంపై పాక్ మాజీ ఆటగాడు బసిత్ అలీ విస్మయం వ్యక్తంచేశాడు. బాబర్ ఆడకపోయినా ఐసీసీ ర్యాంకులను కేటాయిస్తున్నట్లుందని వ్యాఖ్యానించాడు. అసలు ర్యాంకింగ్ సిస్టమ్ అర్థంకావడం లేదని తెలిపాడు. "వన్డే బ్యాటర్ల విభాగంలో ఐసీసీ ర్యాంకులను చూశా. బాబర్ అజామ్ టాప్‌లో ఉన్నాడు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ వరుసగా తర్వాత స్థానాల్లో నిలిచారు. ఇతర పేర్లను చదవాల్సిన అవసరం లేదని అనుకుంటున్నా. ఈ ర్యాంకులను చూస్తుంటే.. బాబర్ అజామ్ ఆడకపోయినా ఫర్వాలేదు అన్నట్లుగా ఐసీసీ తీరు ఉంది. వన్డేల్లో నంబర్‌వన్ ర్యాంకర్‌గా ఉన్నందుకు బాబర్ సంతోషపడతాడు. అసలు ఇలాంటి ర్యాంకులను ఇచ్చిందెవరు? దేని ప్రకారం బాబర్ అజామ్, గిల్ ఈ స్థానాల్లో ఉన్నారు? బాబర్ అజామ్ తన చివరి వన్డేను గతేడాది వరల్డ్ కప్‌లోనే ఆడాడు. అప్పటినుంచి ఒక్కసారి కూడా బరిలోకి దిగలేదు. అయినా, అతడి ర్యాంకు మాత్రం అలానే ఉంది. ఇక భారత యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ శ్రీలంకపైనే ఆడాడు. గొప్ప ప్రదర్శనేమీ చేయలేదు. మరోవైపు గత వన్డే ప్రపంచకప్‌లో రచిన్, క్వింటన్ డికాక్, ట్రావిస్ హెడ్, విరాట్ కోహ్లీ తదితరుల ఆటను చూశాం. టోర్నీలో అద్భుతంగా ఆడి సెంచరీలు సాధించారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).